క్లుప్తంగా

నేడు ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరణ

మిర్యాలగూడ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహం ఆవిష్కరణ శుక్రవారం దామచర్ల మండలం పుట్టలగడ్డంలో ఉన్నట్లు ఆ గ్రామ మాజీ సర్పంచ్ బాషానాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎన్టీఆర్ కుమార్తె, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. విగ్రహా విష్కరణ పురస్కరించుకొని గ్రామంలో బసవతారకం క్యాన్సర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నారా భువనేశ్వరి రాక పురస్కరించుకోని మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



చెక్కులు అందజేస్తున్న నాయకులు

వేములపల్లి : మండలంలోని మొల్కపట్నం గ్రామంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఆ గ్రామానికి చెందిన తండు రేణుకకు రూ.36వేలు, కవితకు రూ.19వేల మంజూరైన చెక్కులను గ్రామశాఖ అధ్యక్షుడు పాదూరి కిరణ్‌రెడ్డి, జిల్లా నాయకులు నామిరెడ్డి యాదగిరిరెడ్డిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ నగేష్, మాజీ ఎంపీటీసీ సైదులు, కరుణాకర్, హరికృష్ణ, లింగయ్య, ఆంజనేయులు, అర్జున్, సుఖేందర్, రామచంద్రయ్య, సైదులు, అంజయ్య, మంగమ్మ, ప్రభాకర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి ఎమ్మెల్సీ నివాళి



తరుణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

హాలియా : బీఆర్ఎస్ హాలియా పట్టణ ప్రధాన కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు కుమారుడు తరుణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గురువారం తరుణ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హాజరై తరుణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు వర్ర వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు సుధాకర్, శ్రీనివాస్, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సతీష్‌రెడ్డి తదితరులు నాయకులు పాల్గొన్నారు.

సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడిగా యాదగిరిరెడ్డి

హాలియా : కాంగ్రెస్ సేవాదళ్ సాగర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా తిరుమలగిరి (సాగర్) మండలంలోని నేతాపురం గ్రామానికి చెందిన కత్తి యాదగిరిరెడ్డి నియమితులయ్యారు. ప్రదేశ్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మిద్దెల జితేందర్ ఆదేశాల మేరకు గురువారం సాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి కత్తి యాదగిరిరెడ్డికి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మాజీ మంత్రి జానారెడ్డి, నల్లగొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి, సాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జితేందర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత



నిత్యావసర సరుకులు అందజేస్తున్న అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని అవంతిపురం వృద్ధాశ్రమానికి గురువారం అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దైద శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను అందజేశారు. ఆ సంఘం వ్యవస్థాపకులు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జేబీ రాజు జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అనంతరం జేబీ రాజు పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్‌చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం నిర్వాహకులు దేవిరెడ్డి మోహన్ రెడ్డి, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు పరంగి రాము, ఎమ్మార్పీఎస్ నాయకులు దైద కిరణ్, పిపుల్ సొసైటీ అధ్యక్షులు సైదులు, కొండలు, కాళీదాస్, విజయ్, రాజ్‌కుమార్, ఉదయ్‌కుమార్, ప్రభాకర్, మణి, పాల్గొన్నారు.



చలకుర్తి-కుంకుడుచెట్టు రోడ్డులో బ్రిడ్జి వద్ద ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు



ఈదులగూడెం రోడ్డులో ఎస్ ఆకారపు మూలమలుపు

ప్రమాదకర మలుపులు

పెద్దవూర : ప్రధాన రహదారులతో పాటు గ్రామీణ రోడ్లపై ఉన్న మూల మలుపులు, దట్టంగా పెరిగిన కంపచెట్లు రోడ్లను కమ్మేసి ప్రమాదాలకు నిలయంగా మారాయి. మండల పరిధిలోని ప్రమాదకరంగా యూ ఆకారపు మూలమలుపులు పదుల సంఖ్యలో ఉన్నాయి. గ్రామీణ రహదారులైన పెద్దవూర-గర్నెకుంట రహదారిపై 3 కిలోమీటర్ల పరిధిలోనే గర్నెకుంట వరకు 48, ఈదులగూడెం వరకు 2 కిలోమీటర్ల పరిధిలో 25, బసిరెడ్డిపల్లి నుంచి శిర్సనగండ్ల వరకు 4కిలోమీటర్ల పరిధిలో 40, నాయినవాని కుంట నుంచి పర్వేదుల వరకు 26 మూలమలుపులు ఉన్నాయి. వీటిలో చాలావరకు అతి ప్రమాదకరంగా ఎస్, యూ ఆకారంలో ఉన్నాయి. ఈ రహదారులపై ఆదమర్చి వాహనాలు నడిపితే అంతే సంగతులు.. ఈ రహదారుపై నిత్యం స్కూల్ బస్సులు, లారీలు, ట్రాక్టర్లు, ద్విచక్రవాహనాలు, ఆటోలు వెళ్తుంటాయి. మూలమలుపుల వద్ద డ్రైవర్ ఏమాత్రం అలసత్వం ప్రదర్శించినా ప్రాణాలకు ముప్పు తప్పదు.



గర్నెకుంట-పెద్దవూర రోడ్డులో వంతెన వద్ద..



బసిరెడ్డిపల్లి సమీపంలో..

ఇరువైపులా కంపచెట్లు..

రహదారుల వెంట కంపచెట్లు పెరిగిపోయి రోడ్లను కమ్మేశాయి. వీటిని అధికారులు తొలగించకపోవడంతో మూలమలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటికి తోడు టెలిఫోన్ గుంతలు, పైపు లైన్ల కోసం రైతులు గుంతలు తీయడంతో ఎదురుగా వచ్చే వాహనాన్ని తప్పించలేక ప్రమాదాలకు గురువుతున్నారు. ఇప్పటికైనా మూలమలుపుల వద్ద హెచ్చరికబోర్డులు ఏర్పాటు చేయాలి.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

కొండమల్లేపల్లి : మండల కేంద్రానికి చెందిన జొరిగళ్ల పుష్పలత ఎనిమిదేళ్ల క్రితం కిడ్నీ సంబంధిత వ్యాధి బాధపడుతూ ఇటీవల మృతిచెందింది. మృతురాలికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. గ్రామానికి చెందిన పలువురు యువకులు రూ.6వేలను ఆ పిల్ల లకు గురువారం ఆర్థికసాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీస్ ప్రచార కార్యదర్శి ఆదిరాల రమేష్, వసుకుల బాలకృష్ణ, కొండపల్లి సుందర్‌పాల్, గ్యార యాదగిరి, ఆదిరాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : మండలంలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన గుణగంటి వెంకన్న, రాచూరి సాలయ్యలు ఇటీవల మృతిచెందారు. ఆ బాధిత కుటుంబసభ్యులను గురువారం బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పేరెల్లి నగేష్ పరామర్శించి రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాదూరి కిరణ్‌రెడ్డి, నామిరెడ్డి యాదగిరిరెడ్డి, సైదులు, కరుణాకర్, పాండు, జానకిరాములు, లింగయ్య, సైదులు, సూరయ్య, సత్యం, బక్కయ్య, సోమయ్య పాల్గొన్నారు.

చందంపేట : మండలంలోని ముడుదండ్ల గ్రామానికి చెందిన సైదయ్య ప్రమాదానికి గురై ఓ ఆస్పత్రితలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు యాసాని రాజవర్ధన్‌రెడ్డి గురువారం ఆయనను పరామర్శించి చికిత్స ఖర్చుల కోసం రూ.5వేలను అందజేశారు. ఆయన వెంట రఘుమారెడ్డి, దామెర శ్రీను, అన్నెపాక నిరంజన్, మురళి, కృష్ణయ్య, యాదయ్య, జంగయ్య, అనిల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మహాసమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

మిర్యాలగూడ : హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈనెల 29న నిర్వహించే బ్రాహ్మణ మహాసమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ధూపదీప, నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ పిలుపునిచ్చారు. గురువారం మిర్యాలగూడలోని వినాయకస్వామి దేవాలయంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురేఖ హాజరుకానున్న ఈ సమ్మేళనానికి సంఘం ప్రతినిధులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. అనంతరం సంఘం మిర్యాలగూడ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చిట్యాల శ్రీనివాస్‌శర్మ, ప్రధాన కార్యదర్శిగా బద్రివాద మహేష్‌శర్మ, ఉపాధ్యక్షులుగా కొడవగంటి సాయిబాబాశర్మ, భూక్యా సేవా, కోశాధికారిగా గొట్టేటి గాయత్రివర్మశర్మ, ప్రచార కార్యదర్శిగా పంచాంగం శేషాచార్యులు, గౌరవ సలహాదారులుగా ఉగ్రదండి హరిప్రసాద్ శర్మ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పైడిమర్రి ప్రసాద్‌శర్మ, సురేష్‌శర్మ, లక్ష్మీనర్సయ్యశర్మ, భవన్నారాయణశర్మ, రామ్మూర్తి శర్మ, పద్మనాభశర్మ, వెంకటరమణశర్మ, సక్రు నాయక్, రామచంద్రు, సాంబయ్యశర్మ, రాజు శర్మ, చిట్యాల వెంకటరమణశర్మ, శశిధర్‌శర్మ, గూడూరు శ్రీనివాస్‌రావు, రామకృష్ణారావు పాల్గొన్నారు.

ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేయాలని వినతి



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దేవరకొండ : స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల విషయంలో ఇద్దరు లేదా అంతేకంటే ఎక్కువ ఉండొద్దనే నిబంధన ఎత్తివేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి ఆయన వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఇద్దరు పిల్లలు ఉంటే ఎన్నికల్లో పోటీ చేయకూడదన్న నిబంధన రాజ్యాంగ విరుద్ధమన్నారు. భారత రాజ్యాంగంలో ప్రతి పౌరుడికి సమాన హక్కులు ఉంటాయన్నారు. తక్షణమే ఈ అంశాన్ని పరిశీలించి ఇద్దరు పిల్లల నిబంధన లేకుండా అందరూ ఎన్నికల్లో పోటీల చేసే అవకాశాన్ని ప్రభుత్వం పునరాలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజారావు, భాస్కరాచారి, అంకం చంద్రమౌళి, చందునాయక్, కృష్ణాచారి, లలిత, శ్రీను, సైదులు, మోహన్, ఆంజనేయులు పాల్గొన్నారు.

వైభవంగా మాస కల్యాణమహోత్సవం



విగ్రహాలను కల్యాణ వేదిక వద్దకు తీసుకొస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని శ్రీలక్ష్మీ నరసింహాస్వామి దేవాలయంలో గురువారం స్వాతి నక్షత్రం, మూడో మాస కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కల్యాణం సందర్భంగా దేవతామూర్తుల విగ్రహాలను కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని కలిగి ఉండాలన్నారు. దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత అలవడుతుందన్నారు. ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల త్యాగాలు వెలకట్టలేనివి



దేవరకొండ : సీపీఐ వందేళ్ల ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న పల్లా నర్సింహారెడ్డి, తదితర నాయకులు

దేవరకొండ : కమ్యూనిస్టుల త్యాగాలు వెలకట్టలేనివని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 100వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో ఆయన ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పెట్టుబడిదారి, భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర సీపీఐదేనన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిందని, నేటితో 100వ సంవత్సరంలోకి అడుగు పెట్టిందన్నారు ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రామస్వామి, ఆంజనేయులు, వెంకట్రాములు, రాంరెడ్డి, కిన్నెర యాదయ్య, మాధవ రెడ్డి, యాదయ్య, వెంకటయ్య, పాల్గొన్నారు.

వందేళ్ల వేడుకలు ఘనంగా నిర్వహించాలి

మిర్యాలగూడ అర్బన్ : భారత కమ్యునిస్టు పార్టీ వందేళ్ల వేడుకలు ఘనంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. గురవారం మిర్యాలగూడ పట్టణంలో ఆ పార్టీ వందేళ్ల వేడుకల సందర్భంగా ఆ పార్టీ జెండాను ఎగురవేసి అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ఎండీ.సయ్యద్, రామలింగం, వెంకన్న, ఎండీ.రహీం, శైలజ, సులోచన, ఎస్కె.సేమియా, పద్మ, వెంకన్న పాల్గొన్నారు.

మిర్యాలగూడ : సీపీఐ వందేళ్ల ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయాలని దామరచర్ల ఆ పార్టీ మండల కార్యదర్శి ధీరావత్ లింగానాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన పార్టీ జెండాను ఎగురవేసి మాట్లాడారు. ఈనెల 30న నల్లగొండలో నిర్వహించే సీపీఐ బహిరంగసభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎండీ సయ్యద్, వెంకన్న, వెంకన్న, శాంత, జమ్ముల కోటయ్య, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : మండల కేంద్రంలో సోమవారం సీపీఐ వందేళ్ల ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి కుంభం జయరాములు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు అలుగుబెల్లి భాస్కర్‌రెడ్డి, గోవిందు, నూనె కాంతారావు పాల్గొన్నారు.

చింతపల్లి: భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల ఆవిర్భావ వేడుకలను గురువారం మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయ ఆవరణలో పార్టీ జెండాను మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందో వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా గ్రామ గ్రామాన పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఈనెల 30న నల్లగొండ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నలుమూలల నుంచి కార్యకర్తలు వేల సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, ఉజ్జిని అంజల్ రావ్, శేఖరా చారి, లక్ష్మయ్య, శంషొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల తరుపున నిరంతర పోరాటం

డిండి : పేద ప్రజల సమస్యల పరిష్కారానికై భారత కమ్యూనిష్టు పార్టీ(సీపీఐ) నిరంతరం పోరాటం చేస్తుందని ఆ పార్టీ జిల్లా సమితి సభ్యుడు తూం బుచ్చిరెడ్డి అన్నారు. సీపీఐ వందో ఆవిర్భావ వేడుకల సందర్భంగా గురువారం మండలంలోని గ్రామాల్లో నిర్వహించిన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటరమణ, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ.మైపొద్దీన్, మండల కార్యదర్శి కనకాచారి, సహాయ కార్యదర్శులు శైలేష్, విజయేందర్‌రెడ్డి, కేశవులు, శ్రీనయ్య,వెంకటేశ్వర్లు, నవీన్,హుస్సేన్, చక్రీ, సాగర్, సలీం పాల్గొన్నారు.



మిర్యాలగూడ : దామరచర్లలో సీపీఐ జెండాను ఎగురవేస్తున్న లింగానాయక్

వేములపల్లి : పేద, బడుగు, బలహీనవర్గాల సమస్యల పరిష్కారానికి వందేళ్లుగా పోరాటం చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మం డల కార్యదర్శి యాదగిరిలు అన్నారు. గురువారం మండల కేంద్రంలో గ్రామ శాఖ కార్యదర్శి పుట్టల రాములు ఏర్పాటు చేసిన సీపీఐ జెండాను సీనియర్ నాయకులు మద్దిరాల రంగారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వెన్నెల, వెంకన్న, కమాలసన్, సతీష్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భిక్షం, ధనమ్మ, సయ్యద్,పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : సీపీఐ వందో ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని గురువారం మండలంలోని చింతకుంట్ల, చెన్నమనేనిపల్లి, చెన్నారం గ్రామాల్లో శ్రేణులు సీపీఐ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు శేఖరాచారి, శ్రీనివాస్‌చరణ్‌రెడ్డి, సోమ్లానాయక్, ధర్మయ్య, వెంకటయ్య, వీరస్వామి, ఇద్దయ్య, లక్ష్మయ్య, కాశయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.



చింతపల్లిలో..



డిండిలో..



పెద్దఅడిశర్లపల్లి : జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు జయరాములు

నేత్రాల సేకరణ

నల్లగొండ టౌన్: నల్లగొండ మండలం పగిడిమర్రికి చెందిన బిక్కుమల్ల లింగమ్మ అనే వృద్ధురాలు బుధవారం మృతి చెందింది. విషయం తెలిసిన డాక్టర్లు హరనాథ్, పుల్లారావు బుధవారం రాత్రి లింగమ్మ కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా సంప్రదించి వారి అనుమతితో లింగమ్మ నేత్రాలను సేకరించారు.

టూ టౌన్ పోలీస్ స్టేషన్ డీఎస్పీ తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ను గురువారం మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజశేఖర్‌రాజు తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణ, స్టేషన్ రికార్డులు, సిబ్బంది విధుల నిర్వహణ, పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన నేరాలు, వాటి నివారణ చర్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. అనంతరం స్టేషన్‌లో మొక్కలను నాటారు. సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉత్తమ పనితీరు ప్రదర్శించిన సీఐ నాగార్జున, ఎస్ఐ బి.రాంబాబు, డి.హరీశ్‌రెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది అభినందించారు.

నారాయణ కళాశాల ఎదుట ఎస్ఎఫ్ఐ ధర్నా



నారాయణ కళాశాల వద్ద ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న మిర్యాలగూడ పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆ కళాశాల ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు ముడావత్ జగన్ మాట్లాడుతూ క్రిస్మస్ సెలవుల్లోనూ కళాశాల నడుపుతూ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఆ కళాశాలపై గతంలో కూడా ప్రభుత్వ నిబంధనలు ఉల్లఘిస్తుందని ఉన్నతాధికారులు ఫిర్యాదు చేసినా స్పందించడంలేదని ఆరోపించారు. ఇప్పటికైనా నారాయణ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలను చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నుమాన్, తరుణ్, బురాన్, ప్రేమ్, కార్తిక్, సైదులు, మనోహర్, పవన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ మహాసభలను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బక్కా శ్రీనివాసచారి

మిర్యాలగూడ అర్బన్ : నల్లగొండ జిల్లా కేంద్రంలో శనివారం నుంచి ప్రారంభం కానున్న యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బక్కా శ్రీనివాచారి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని యూటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 7వేల మంది ఉపాధ్యాయులతో మూడు రోజుల పాటు నిర్వహించే ఈ మహాసభల్లో విద్యారంగంలోని అసమానతలు, అంతరంగాలపై చర్చించనున్నట్లు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.నాగమణి, జిల్లా కార్యదర్శి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు చిన్న వెంకన్న, ఎల్.రమణ, పి.సత్యనారాణ, కె.మధుసూదన్, శ్యామ్‌కుమార్ తదితరలు పాల్గొన్నారు.

అసలే ఇరుకు రోడ్డు.. ఆపై ఆక్రమణలు!



రోడ్డును ఆక్రమించి నిర్మించిన డ్రెయినేజీ



చర్చిరోడ్డులో జామ్ అయిన ట్రాఫిక్

- వాహనాల రాకపోకలకు ఇబ్బందులు
- ఆక్రమణలు తొలగించాలని అధికారులకు విన్నపం

మిర్యాలగూడ : పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య తీవ్రతరమవుతుంది. ఏ రోడ్డు చూసినా ఆక్రమణలకు గురైంది. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోడ్డు విస్తరణలో భాగంగా ఇటీవల సాగర్‌రోడ్డు ఎఫ్‌సీఐ నుంచి బస్టాండ్ వరకు మాత్రమే విస్తరణ పనులు చేపట్టారు. అక్కడి నుంచి ఈదులగూడ వరకు కొంతమేరకు చేసినా ప్రధాన కూడలిలో మాత్రం విస్తరణ పనులు జరగడం లేదు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. చర్చి రోడ్డుకు వెళ్లే దారి మరోసారి ఆక్రమణకు గురైంది. పట్టణ నడిబొడ్డున రోడ్డు ఆక్రమించి రెండు అడుగుల నిర్మాణం చేసినా మున్సిపల్ అధికారులు గాని ఆర్ అండ్‌బీ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పట్టణంలోని తెలంగాణ చౌరస్తా నుంచి శివాలయంకు వెళ్లే రోడ్డులో ప్రారంభంలో ఉన్న రాఘవ థియేటర్ శ్రీలత లాడ్జి మధ్య రోడ్డుపై శ్రీలత లాడ్జి యజమాని దక్షిణం వైపు గోడ వెంట రోడ్డుపై సుమారు రెండు అడుగుల మేరా ముందుకు వచ్చి చిన్న అరుగు నిర్మించారు. ఆ రోడ్డు శ్రీలత లాడ్జి వద్ద 33 అడుగులుంటే కొద్ది దూరం వెళ్లాక ఒక చోట 40, మరో చోట 50 అడుగుల వెడల్పు ఉంది. ఈ రోడ్డుపై వ్యాపార సంస్థలు, చర్చి, దేవాలయాలు, మసీదులు ఉన్నాయి. భారీ ట్రాఫిక్ ఉండే రోడ్డు ఇప్పటికే ఇరుకుగా ఉందంటే రోడ్డును ఆక్రమించడంతో మరింత ఇరుకుగా మారింది. రాకపోకలకు మరింత ఇబ్బందికరంగా మారిందని ప్రజలు అంటున్నారు. అదేవిధంగా సాగర్ గ్రాండ్ ఎదురుగా సబ్ కలెక్టర్ గృహం ఉన్నప్పటికీ ఆ రోడ్డు నిత్యం రద్దీగా ఉండడం, రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్ సమస్య ఎదురవుతుంది.

ఆక్రమణలను తొలగిస్తాం

చర్చి రోడ్డులో ఆక్రమణల విషయం తమ దృష్టికి వచ్చింది. వాటి తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా మున్సిపల్ రోడ్డును ఆక్రమిస్తే వారిని ఉపేక్షించం చర్యలు తీసుకుంటాం.

– ఎండీ.యూసుఫ్ మున్సిపల్ కమిషనర్